క్లుప్తంగా

ఆర్‌ఏఓగా అంకిత్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

యానాం: యానాం రీజినల్ అడ్మినిస్ట్రేటర్‌గా ఐఏఎస్ అధికారి అంకిత్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆర్‌ఏఓగా ఉన్న మునిస్వామి పుదుచ్చేరి సమాచార శాఖ డైరెక్టర్‌గా బదిలీ అయ్యింది. దీంతో ఆర్‌ఏఓగా ఐఏఎస్ అధికారిని పుదుచ్చేరి ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా 2023 కేడర్ ఐఏఎస్ అధికారి అంకిత్‌కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పలువురు అంకిత్‌కుమార్‌ను నాయకులు మాగాపు సుబ్బారావు తదితరులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

రాష్ట్ర అగ్రిమిషన్ సభ్యుడిగా ఉమ

ఉప్పలగుప్తం: రాష్ట్ర అగ్రిమిషన్ బోర్డు సభ్యుడిగా మండలంలోని గోపవరం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు అయితాబత్తుల ఉమామహేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు గురువారం ఉత్తర్వులు అందాయని ఓ ప్రకటనలో తెలిపారు. ఆయనను పలువురు అభినందించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా గొలకోటి


గొలకోటి చిన చింతారావు

కాట్రేనికోన: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహించే గురు పూజోత్సవంలో భాగంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రదానం చేయడం సాంప్రదాయంగా వస్తోంది. మండలంలో చెయ్యేరు పంచాయతీ శివారు రాయుడు పాలెం ఎంపీపీ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు గొలకోటి చిన చింతారావు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. గత 25 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులుగా ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను ఉందిస్తున్నారు. చింతారావును చెయ్యేరు సర్పంచి చెల్లి సురేష్, గొలకోటి దొరబాబు, ఎంఈఓ వెంకటరమణ, సీఆర్‌ఎం టీలు కొప్పిశెట్టి నాగభూషణం, గిడ్డి శ్రీనివాస్, మంత్రిప్రగడ శ్రీనివాస్, పాము రవికుమార్ అభినందించారు.

గురువులకు సత్కారం

అమలాపురం రూరల్: వన్నెచింతలపూడి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయుడు వి.నాగేశ్వరరావును పాఠశాల విద్యార్థులు ఘనంగా సత్కరించారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులతో గురువు ఆకారంలో ఏర్పడి, గురువులపై భక్తిని చాటుకున్నారు. సమనస స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శివన్నారాయణ విద్యార్థులను, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎలిపే ముత్యాలబాబు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యానాంలో..

యానాం: సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలకపాత్ర వహిస్తారని దేశ భవిష్యత్ వారి చేతుల్లోనే రూపొందుతుందని ఆర్‌ఏఓ, ఐఏఎస్ అధికారి అంకిత్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిటైర్డ్ టీచర్లు గీదా భానుప్రసాద్, చిక్కాల వెంకటేశ్వర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్‌ప్రవీణ్, టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంతు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రత్నప్రభ, పలుపాఠశాలల టీచర్లు పాల్గొన్నారు.

పదోన్నతుల కోసం అధ్యాపకుల వినతి

తమకు పదోన్నతులు కల్పించాలంటూ గురువారం డాక్టర్ ఎస్ఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అధ్యాపకులు గురువారం ఆర్‌ఏఓ అంకిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. 2007నుంచి యూజీసీ నిబంధనలు అమలుచేసి పదోన్నతులు కల్పించాలని, సీఏఎస్ కెరీర్ అడ్వాన్స్‌మెంట్‌స్కీమ్‌ను అమలు చేయాలని కోరారు.

భారీ అన్నదాన కార్యక్రమాలు

తాళ్లరేవు: గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మండలంలోని పలు చోట్ల గురువారం భారీ అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రధానంగా తాళ్లరేవు పరదేశమ్మ వీధిలో శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారి 14వ వార్షిక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు.

రూ.19 వేలు పలికిన లడ్డూ

పటవల గ్రామంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఏర్పాటు చేసిన లడ్డూ రూ.19 వేలు ధర పలికింది. గ్రామానికి చెందిన భజన బ్రదర్స్ ఈ లడ్డూను వేలంపాటలో దక్కించుకున్నారు.

శంకర శాస్త్రికి ఘన సన్మానం

కాట్రేనికోన: మండల కేంద్రం గేటు సెంటరులో వరసిద్ధి వినాయక ఉత్సవాల్లో పూజా క్రతువులు నిర్వహించిన వేద పండితులు బ్రహ్మశ్రీ ఆకొండి శంకరశాస్త్రి ని ఉత్సవ కమిటీ, వర్తక సంఘం, గణేష్ యూత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానం చేశారు. కాట్రేనికోన గేటు సెంటరులో గణపత్రి నవరాత్రులు సందర్భంగా పూజలు అందుకున్న గణనాథునికి ఉద్వాసన కార్యక్రమం జరిగింది. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయకునికి వేలం పాటలు నిర్వహించగా పెద్ద లడ్డూ రూ.24,500లకు గువ్వాల శ్రీనివాసరావు, చిన్న లడ్డూలను రూ.9వేలకు గుత్తుల సాయిబాబా, రూ.3వేలకు శివ ఫ్రూట్స్ దక్కించుకున్నారు. కార్యక్రమంలో గువ్వాల బుజ్జి, వాసంశెట్టి రాజేశ్వరరావు, ఆకొండి మహేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలే ముఖ్యం

- పుట్టిన బిడ్డకు తప్పనిసరి
- శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుదల
- తల్లులకు అవగాహన కార్యక్రమాలు


తల్లిపాల విశిష్టతపై తల్లులకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సీడీపీవో ముదునూరి నిహారిక

కాట్రేనికోన: పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టాలి. తల్లిపాలే శ్రేయస్కరమని, వాటిలో అద్భుతమైన పోషక విలువలు, రోగ నిరోధక శక్తి కలిగి నవజాత శిశువు పెరుగుదలకు కీలయ పాత్ర పోషిస్తాయని ముమ్మిడివరం మహిళ శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ ముదునూరి నిహారిక హితవు పలికారు. ఆరోగ్యవతంమైన నవజాత శిశువు జీవితానికి తల్లి ముర్రుపాలు శ్రేష్టమైనవని వైద్యులు చెబుతున్నారు. ఆరోగ్యవంతమైనకు తల్లి పాలు అవశ్యకతను తల్లులకు అవగాహన కల్పించేకు ప్రతి ఏటా వారోత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రతి ఏటా తల్లిపాల వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు ముమ్మిడివరం కేంద్రంగా ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ.పోలవరం మండలాలలో 10 సెక్టార్లు పరిధిలో 252 అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయి. అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారు.

పాలిచ్చే తల్లులకే మంచిది

నవజాత శిశువుకు కచ్చితంగా ఆరు నెలలపాటు పోషక విలువలు ఉన్న తల్లిపాలు అందించాలని, తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రీరామ రక్ష వంటిదన్నారు. అనేక పోషక విలువలతో ఉన్న తల్లి ముర్రుపాలు పసుపు రంగులో చిక్కగా ఉండి అధిక ప్రొటీన్లను కలిగి ఉంటాయని డాక్టర్ భావన అన్నారు. తల్లి బిడ్డకు పాలు ఆహారంగా అందించడం ద్వారా మహిళలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. మహిళల్లో వచ్చే ప్రధానమైన ఆరోగ్య సమస్య బెస్ట్ క్యాన్సర్‌కు ఆస్కారం ఉండదు. తల్లి ముర్రు పాలు రోగాలను ఎదుర్కొనే శక్తి, శిశువు వయస్సుకు తగిన విధంగా పెరుగుదల తల్లి పాలలో ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఆరు నెల పాటు ఆహారంగా అందిస్తే తేలికగా జీర్ణం అవుతుంది. బిడ్డ మానసిక శారీరక వికాసానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. బిడ్డకు ఆస్తమా, శ్వాస కోశ వ్యాధులు, చర్మవాధులను దరి చేరనీయవు.

క్యాన్సర్‌కి దూరం



తల్లి ముర్రుపాలులో రోగ నిరోధక శక్తి ఉంటుంది. ఇవి తాగి శిశువు ఆరోగ్యవంతంగా పెరుగుతుంది. నవజాత శిశువుకు తల్లి ముర్రుపాలు ఆహారంగా అందిస్తే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉండడంతోపాటు మహిళలో వచ్చే బెస్ట్ క్యానర్స్‌ను నిర్మూలించవచ్చు. రోజుకు కనీసం 20 సార్లు చొప్పున ఆరు నెల పాటు కచ్చితంగా తల్లిపాలు బిడ్డకు అందించాలి. ఆరు నెలలు తరువాత తల్లి పాలుతో పాటు అనుబంధ ఆహారాన్ని అందించాలి.

–డాక్టర్ భావన, కాట్రేనికోన

శిశువు పెరుగుదల



నవజాత శిశువుకు ముర్రుపాలు అందించడంతో బిడ్డ వ్యాధి నిరోధక శక్తి పెరగడంతోపాటు ఎదుగుదల కూడా ఉంటుంది. తల్లు బిడ్డకు పాలు ఇవ్వడంపై అవగాహన కల్పిస్తున్నాం. తల్లిపాలపై అంగన్‌వాడీల్లో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం.

– ముదునూరి నిహారిక, ఐసీడీఎస్, సీడీపీఓ ముమ్మిడివరం ప్రాజెక్టు

ఉల్లి వ్యాపారులపై జేసీ తీవ్ర అసంతృప్తి

అమలాపురం రూరల్: రాష్ట్రంలో ఉల్లి పంటను పండించే రైతులు సరైన గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఇబ్బందులు నేపథ్యంలో జిల్లాలో ఉల్లి వ్యాపారులు రైతుల పట్ల ఏమాత్రం శ్రద్ధ తీసుకోకుండా సోలాపూర్ ఉల్లిపాయలు కొంటున్నారని ఇది సరైన పద్ధతి కాదని కలెక్టర్ పౌరసరఫరాలు నిషాంతి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మన రైతుల ఇబ్బందులు పట్టించుకోకుండా పరాయి రాష్ట్రాన్ని ప్రోత్సహించడం మన రైతులకి నష్టదాయకమే కాకుండా మార్కెట్ పన్నుల రూపంలో వచ్చే ఆదాయం గండి పడుతుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఉల్లిపాయల రైతులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ప్రభుత్వం కూడా నేరుగా కర్నూలు ఉల్లిపాయల కొనుగోలు చేసి స్థానిక రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు తక్కువ ధరకే అందజేస్తున్నారని అందువల్ల సాధారణ వ్యాపారులు కూడా కర్నూలు ఉల్లికొని ప్రోత్సహించాలన్నారు. ఇప్పుడున్న మార్కెట్ స్థితిగతులను అర్థం చేసుకుని ఉల్లిపాయల అక్రమ నిల్వకు ఎవరూ పాల్పడవద్దని, అక్రమాలకు పాల్పడినచో కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ముఖ్యంగా రావులపాలెం, చొప్పెల్ల, మండపేట, అమలాపురం, ఉల్లి వ్యాపారులు ప్రభుత్వ ఆశయానికి పూర్తిగా మద్దతుగా సహకరించాలన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి తగిన నిఘా చర్యలు చేపట్టాలని తూనికలు కొలతలు ఆహార భద్రత శాఖల సమన్వ యంతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ నిల్వలను అరికట్టాలని సరైన లైసెన్సులు మంజూరయ్యే విధంగా చూడాలని ఆదేశించారు.

యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం రూరల్: జిల్లాలో యూరియా ఎరువులు పక్కదారి పట్టించినా.. ఎరువుల కొరత సృష్టించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ మార్కెటింగ్, సహకార శాఖల అధికారులతో గురువారం సమావేశం నిర్వహించి యూరియా, ఎరువులు డిమాండ్, సరఫరా స్థితిగతులు, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం నానో ఎరువుల ద్వారా ఉపయోగాలు రబీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ అంశాలపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్‌లు ఆర్‌ఎస్‌కేల్లో ఎరువుల లెక్కలు పక్కాగా ఉండాలన్నారు. యూరియా ఎరువులు పక్కదారి పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఎరువుల సరఫరాపై ఏవైనా ఫిర్యాదులు లేదా సమాచారాన్ని అందించేందుకు కోనసీమ కలెక్టరేట్‌లో 08856- 293104 ఫోన్ చేయవచ్చని రైతులకు సూచించారు. ఈ నంబర్ ఎరువులు దుకాణాలు, సొసైటీల వద్ద తప్పనిసరిగా ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఎరువుల లెక్కలకు సంబంధించి ఫిజికల్, ఆన్‌లైన్‌లో రికార్డులతో లావాదేవీలు పారదర్శకంగా ఉండాలన్నారు. జిల్లాలో యూరియా, ఇతర ఎరువుల సరఫరాపై నిరంతర నిఘాతో అప్రమత్తంగా ఉండాలని పక్కదోవ పట్టేందుకు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు నానో ఎరువుల ప్రయోజనాలపై అవగాహన కల్పించి డ్రోన్ సహాయంతో నానో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని సాధించేందుకు రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, మండల వ్యవసాయాధికారుల పాల్గొన్నారు.

నాయకులలకు అభినందనలు


నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా నియమితులైన మల్లీశ్వరిని అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే పొన్నాడ

తాళ్లరేవు: వైఎస్సార్ సీపీ ముమ్మిడివరం నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులుగా నియమితులైన వారికి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కోఆర్డినేటర్ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. మండలం నుంచి ఆరుగురికి నియోజకవర్గ పదవులు లభించాయి. ముమ్మిడివరం నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమితులైన నీలపల్లి గ్రామానికి చెందిన రేవు మల్లీశ్వరి, పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్‌తో కలిసి పొన్నాడను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొన్నాడ, మల్లీశ్వరిని దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. అదేవిధంగా పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడిగా నియమితులైన నీలపల్లికి చెందిన పందిరిపల్లి రాజేష్, ఇంటలెక్చువల్ (మేధావుల) విభాగం అధ్యక్షుడిగా వ్యవసాయశాఖ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ పెట్ల సూర్యనారాయణ రాజు, కల్చరల్ విభాగం అధ్యక్షురాలుగా పోతుల రత్నకుమారి ఎమ్మెల్యే పొన్నాడను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మండలంనుంచి ఎస్టీ విభాగం అధ్యక్షునిగా సూర్యనారాయణ, ఆర్‌టీఐ విభాగం అధ్యక్షునిగా పొన్నాడ భైరవమూర్తి నియమితులయ్యారు.

సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాలి


ముమ్మిడివరంలో ఎరువుల షాపును తనిఖీ చేస్తున్న జేసీ నిశాంతి తదితరులు

ముమ్మిడివరం: ప్రకృతి సహజ సిద్ధ సేంద్రియ వ్యవసాయ విధానాలు అవలంభించడం ద్వారా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ భూసారాన్ని పెంచేలా రైతాంగాన్ని ప్రోత్సహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి వ్యవసాయాధికారులకు సూచించారు. గురువారం మండలంలో కోరమండల్ ఇంటర్నేషనల్ ఎరువుల షాపును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల లైసెన్సులు, గడువు తేదీ, వివిధ అనుబంధ రుజువులు, ఎరువుల ధరలు కల్పిస్తున్న సబ్సిడీలు, నిల్వలు, స్టాక్ రిజిష్టర్లు, ఈపోస్ మెషీన్‌లో ఎరువుల నిల్వలు మొదలగు అంశాలను రికార్డుల ఆధారంగా పరిశీలించారు. యూరియా ఇతర నిల్వలు, ఉంచకూడదని, బ్లాక్ మార్కెట్‌కు తరలించకూడదని, ఎమ్మార్పికి మించి అధిక ధరలకు అమ్మకాలు చేయొద్దని అన్నారు. రైతుకు ఉన్న సాగు విస్తీర్ణం మేరకు మాత్రమే ఎరువులు సరఫరా చేయాలని, అంతకు మించి రైతుకు అమ్మకూడదని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి బోసు బాబు, ఏడీ గౌతమ్, ఏఓ ప్రశాంతకుమార్, సీఐ ఎం.మోహన్‌కుమార్, తహసీల్దార్ ట.సుభాష్ పాల్గొన్నారు.

ఫ్లెక్సీలపై వివాదాస్పద రాతలు రాస్తే చర్యలు తప్పవు

అమలాపురం రూరల్: ఫ్లెక్సీలపై వివాదాస్పద రాతలు రాస్తే చర్యలు తప్పవని అమలాపురం డీఎస్పీ టీఎస్‌ఆర్‌కే ప్రసాద్ హెచ్చరించారు. అమలాపురం రూరల్ సీఐ కార్యాలయంలో గురువారం ఫ్లెక్సీ యజమానులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఇటీవల జిల్లాలో ఫ్లెక్సీలకు సంబంధించి వివాదాస్పద వ్యాఖ్యలు రావడం జరిగిందన్నారు. జిల్లా పేరు విషయంలో కొంతమంది ప్రచురించడం జరిగిందన్నారు. ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా మన జిల్లాను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాగా ప్రకటించిందన్నారు. ఎవరైనా సరే ఇక నుంచి ఫ్లెక్సీలో పేరు విషయంలో రెండు వర్గాల మధ్య విద్వేషాలు గాని, వైషమ్యాలు రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు పెడితే ఆ ఫ్లెక్సీని వెంటనే తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫ్లెక్సీ వ్యాపారులు బాధ్యత వహించాలని సూచించారు. సమావేశంలో రూరల్ సీఐ ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాద్

ప్రణాళికాబద్ధంగా పంచాయతీల అభివృద్ధి

ఐ.పోలవరం: పంచాయతీ పరిధిలోని అన్ని శాఖల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, అందుకు తగినట్టుగా పంచాయతీలను అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవో డి.ఎల్.ఎస్.శర్మ అన్నారు. ఐ.పోలవరం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ అభివృద్ధి, ప్రణాళికపై వర్కు షాప్ నిర్వహించారు. మండల పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిశా శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మోర్తా మిరియం జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం ఈ వర్కుషాపు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్తమ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అవార్డులు అందిస్తోందన్నారు. పంచాయతీలలో ఉన్న వనరులు, వినియోగం, లేని వనరులను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సూపరింటెండెంట్ లక్ష్మీ నిర్సింహమూర్తితోపాటు పలువురు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ హెచ్‌ఎంగా రాణి

అమలాపురం రూరల్: కోనసీమ జిల్లా ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయినిగా ఇందుపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం లంక రాణి ఎంపికయ్యారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తూ బాధ్యతాయుతంగా సేవలందిస్తున్న అమలాపురం మండలం ఇందుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని లంక రాణిని జిల్లా ఉత్తమ అవార్డు వరించింది. ఆమెను పలువురు అభినందించారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

అల్లవరం: దేవగుప్తం పెదాంధ్రపేటలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి 24 గంటలు గడిచినా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించలేకపోవడంతో ఆ ప్రాంతానికి చెందిన గృహ వినియోగదారులు అల్లవరం సబ్ స్టేషన్‌ని బుధవారం రాత్రి ముట్టడించిన విషయం విదితమే. దీంతో విద్యుత్ అధికారులు గురువారం స్పందించారు. 63 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించామని ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

ఘనంగా గణపతికి పూజలు

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి వారి ఆలయంలో కొలువై ఉన్న గణపతి ఆలయంలో స్వామివారికి గరికి పూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. అనంతరం దుర్వార్చన, తదితర కార్యక్రమాలు ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్బారావు, బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్, పురోహితుల నాగాభట్ల రామకృష్ణ మూర్తి శాస్త్రోక్తంగా జరిపారు. స్వామి వారికి ప్రీతికరమైన వివిధ రకాలైన పండ్లతో స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులకు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి వి.సత్యనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. వేద పండితులు బ్రహ్మశ్రీ గంటి సుబ్రమణ్యం, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ


ఉప్పలగుప్తంలో సామాజిక తనిఖీ చేస్తున్న అధికారులు

ఉప్పలగుప్తం: మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి.తులసీకృష్ణ ఆధ్వర్యంలో డ్వామా పీడీ ఎస్.మధుసూదనరావు ఉపాధి పనులపై గురువారం ప్రజావేదిక నిర్వహించి 18వ విడత సామాజిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు 17 గ్రామాల్లో జరిగిన పనులపై ఆరా తీశారు. తనిఖీ చేసిన డీఆర్‌పీలు గ్రామాల వారీగా తనిఖీ జరిగిన పనులను ఫీల్డ్ అసిస్టెంట్ల సమక్షంలో పీడీకు చదివి వినిపించారు. మండలంలో వేతనాలుగా ఎమ్‌జీఎన్ఆర్‌ఈజీఎస్ నుంచి రూ.10.72 కోట్లు చెల్లించగా, పంచాయితీ రాజ్ శాఖ మెటీరియల్ నిమిత్తం రూ.4.82 కోట్లను కలిపి రూ.15.55 కోట్లకు అధికారులు ఆడిట్ నిర్వహించారు. ఈ ఆడిట్‌లో అవకతవకలను గుర్తించి జరిమానా రూ.5 వేలు, రికవరీ రూ.65 వేలు, డ్రాపింగ్ నగదు రూ.50 వేలను జమ చేయాలని పీడీ మధుసూదనరావు, ఇన్‌చార్జ్ ఏపీవో ఎం.వీరబాబుకు సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ డి.రాంబాబు, విజిలెన్స్ అధికారి కె.సత్యనారాయణ, అంబుడ్స్‌మెన్ ఎ.శ్రీనివాసరావు, ఎస్ఆర్‌పీ పి.సింహాద్రి, ఏపీవో వి.రాజామణి, పీఆర్ ఏఈ వి.రాధాకృష్ణ, ఎస్‌టీఎం కె.సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం సబ్‌స్టేషన్ పరిశీలన


అల్లవరం: ఆక్వా రైతులపై మండలంలోని విద్యుత్ అధికారులు, లైన్‌మన్‌లు నిర్లక్ష్యం వహించడంపై అమలాపురం క్షత్రియ కళ్యాణ మండపంలో ఇటీవల జరిగిన ఆక్వా రైతుల జిల్లా సదస్సులో ట్రాన్స్‌కో ఎస్‌ఈ రాజేశ్వరికి మండలానికి చెందిన కొంత మంది రైతులు ఫిర్యాదు చేశారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తించే లైన్‌మన్‌లు, మండల స్థాయిలో విధులు నిర్వర్తించే ఏఈ, ఏడీలు కనీసం ఫోన్‌కి స్పందించరని, రూ.లక్షలు వెచ్చించి ఆక్వా సాగు చేస్తుంటే విద్యుత్ సమస్యలపై అధికారులు స్పందించడం లేదని తద్వారా తీవ్రంగా నష్టపోతున్నామని ఎస్‌ఈ దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఫిర్యాదు నేపథ్యంలో ట్రాన్స్‌కో ఎస్‌ఈ రాజేశ్వరి అల్లవరం సబ్ స్టేషన్‌ను గురువారం పరిశీలించి రికార్డులను తనిఖీలు చేశారు. అనంతరం సబ్‌స్టేషన్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గృహ, ఆక్వా వినియోగదారులు పట్ల మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, వినియోగదారులకు ఫోన్‌కు విద్యుత్ సిబ్బంది స్పందించాలని సూచించారు. ఆమె వెంట ఏడీ రాంబాబు, ఏఈ వెంకటేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.20,101 పలికిన గణపతి లడ్డూ


లడ్డూను దక్కించుకున్న లక్ష్మణరావు దంపతులను సత్కరిస్తున్న బులియన్ అసోసియేషన్ ప్రతినిధులు


అమలాపురం టౌన్: ఆది గణపతి వర్తక సంఘం (షరాబుల పందిరి) ఆధ్వర్యంలో స్థానిక ముమ్మిడివరం గేటు సెంటర్‌లో గణపతి మండపంలో స్వామి వద్ద ప్రసాదంగా ఉంచిన లడ్డూకు గురువారం వేలం పాట నిర్వహించారు. అమలాపురం హోల్ సేల్ ఫ్రూట్స్ వ్యాపారస్తుడు నిమ్మన లక్ష్మణరావు దంపతులు వేలంలో పాల్గొని స్వామి లడ్డూను దక్కించుకున్నారు. లక్ష్మణరావు దంపతులను బులియన్ అసోసియేషన్ (బంగారు, వెండి వర్తకుల సంఘం) ప్రతినిధులు బోణం సత్య వరప్రసాద్, సత్తిబాబు సత్కరించారు.

క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణ


రేషన్ పంపిణీపై అభిప్రాయ సేకరణ చేస్తున్న డీఎస్‌వో ఉదయభాస్కర్

అమలాపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ నిత్యావసరాలు పంపిణీ చేసే వాహనాలను రద్దుచేసి రేషన్ షాపుల ద్వారా రేషన్ జారీ ప్రక్రియ ప్రారంభించాక రేషన్ పంపిణీపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రేషన్ షాపు వద్ద నోటీసు బోర్డులో ఒక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసిందని దాని ద్వారా కార్డుదారులు తమ అభిప్రాయాలను నిర్భయంగా, నిష్పక్షపాతంగా వెల్లడించే అవకాశం ఉందని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ గురువారం తెలిపారు. ఈ క్యూఆర్ కోడ్ అనేది ప్రతి రేషన్ షాప్ వద్ద ఉందని, కార్డుదారు తమ సెల్ ఫోన్ ద్వారా స్కానింగ్ చేస్తే లింకు ఓపెన్ అవుతుందని ఆ లింకు ద్వారా రేషన్ షాప్ నంబరు, కార్డు నంబరు ఇచ్చాక ఈనెల సరుకులు తీసుకున్నారా లేదా తీసుకున్నట్లయితే సరుకుల నాణ్యత సంతృప్తి కరంగా ఉందా, లేదా షాపుదారు సరైన ధర వసూలు చేస్తున్నారా, తూకం సరిగా ఉంటుందా, రేషన్‌షాపు డీలరు కార్డుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తున్నారా లేదా అనే ఐదు ప్రశ్నలకు అవును, కాదు ద్వారా సమాధానం ఇవ్వవచ్చన్నారు. లబ్ధిదారుల ఫోన్‌లో లబ్ధిదారుల అభిప్రాయాలను నిర్మొహమాటంగా ఏ విధమైన ఒత్తిడికి లొంగాల్సిన పనిలేదని నిష్పక్షపాతంగా జవాబు ఇవ్వవచ్చన్నారు. అయితే ఈ క్యూఆర్ కోడ్ సౌకర్యం ఉన్నట్లు చాలా మంది వినియోగదారులకు తెలియడం లేదన్నారు. పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్లు, రేషన్‌డీలర్లకు అవగాహన కల్పించాలన్నారు.

సుస్థిర పాలనపై అవగాహన కలిగి ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో తులసీకృష్ణ

ఉప్పలగుప్తం: సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామాలను అభివృద్ధి చేసుకునే దిశగా సుస్థిర పాలనపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో బి.తులసీకృష్ణ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, పంచాయతీ కార్యదర్శులకు గురువారం శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యకలాపాలపై సిబ్బందికి ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, వైస్ ఎంపీపీ సాదే శ్రీనువాసరావు, సర్పంచ్‌లు యర్రంశెట్టి రామచంద్రరావు, కుంచే బుల్లియ్య, జోగి రాజేశ్వరి, వాకపల్లి ఈశ్వరి, నల్లా వెంకటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యుడు షేక్ అహ్మద్ ఆలీషా, ఈవోపీఆర్‌డీ పి.రాజ్‌కుమార్, ఎంఈవో సత్తి సత్యకృష్ణ, పీఆర్ ఏఈ వి.రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక

ఐ.పోలవరం: గ్రామం నుంచి ముగ్గురికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు వరించాయి. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు–2025 పురస్కారాలకు ఐ.పోలవరం మండలం నుంచిముగ్గురు ఎంపికయ్యారని మండల విద్యాశాఖాధికారులు కొండా రెడ్డి, సురేష్ బాబు తెలిపారు. ఐ.పోలవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల భాష పాఠశాల సహాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, కేశనకుర్రు మండలం ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల అక్కుపువాని చెరువు, పేర్రాజుచెరువు పాఠశాలల్లో పని చేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు కేవీవీఎస్ ఆచార్యులు, గుత్తుల వెంకటేశ్వర్లు ఈ సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారన్నారు. వీరిని ముమ్మిడివరం శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బారాజు, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రులు శాసన మండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం, ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు అభినందించారు.

బాధితులందరికీ పరిహారం అందజేయాలి

యానాం: ఓఎన్‌జీసీ గ్యాస్‌పైపులైన్ లీకేజీతో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించి జరిగిన నష్టానికి సంబంధింత సంస్థ బాధ్యత వహించి తక్షణం బాధితులందరికీ పరిహారం అందించాలని ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త తోట రాజు పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఘటనపై ఇప్పటికే తాను సీఎం రంగసామిని కలిసి వినతిపత్రం అందజేశానన్నారు. రాజ్‌నివాస్‌లో ఎల్జీ కైలాషనాథన్‌కు సైతం వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. గోదావరి మధ్యలో అగ్ని ప్రమాదం జరగడంతో ప్రాణాపాయం తప్పిందని జనవాసాల మధ్య ప్రమాదం జరిగితే అపారనష్టం సంభవించేదన్నారు. తక్షణం పుదుచ్చేరి ప్రభుత్వం స్పందించి తీర గ్రామాలతో పాటు అన్ని గ్రామాలకు పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

9న జిల్లా స్థాయి 5కే రన్

ముమ్మిడివరం: యువతలో హెచ్‌ఐవీ, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై అవగాహన పెంపొందించేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 9వ తేదీన జిల్లాస్థాయి మార్తన్ 5కే రన్ పోటీలను నిర్వహిస్తున్నట్టు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టీబీ అధికారి సీహెచ్‌వీ భారతి లక్ష్మీతెలిపారు. ప్రభుత్వ , ప్రైవేటు కళాశాలలో 17 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొనవచ్చునన్నారు. ఆసక్తి ఉన్న వారు 90000397803 నంబర్‌కు సంప్రదించాలన్నారు.